ప్రజాశక్తి
శనివారం 11 మే 2024 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రజల కోసం పనిచేసే వారిని ఆదరించండి

సిపిఐ మహిళా సంఘం నాయకురాలు వినోదిని

ప్రజాశక్తి-నెల్లూరు

సొంత లాభాల కోసం, రాజకీయ లబ్ధికోసం పని చేసేవారిని కాకుండా ప్రజా సమస్యలపై చట్టసభల్లో ప్రజాగళం వినిపించే నాయకులను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ మహిళా సంఘం జిల్లా నాయ కురాలు వినోదిని పిలుపు నిచ్చారు. శుక్రవారం మే 13వ తేదీన జరగనున్న ఎన్నికలను పురస్కరిం చుకొని నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ గెలుపును ఆకాంక్షిస్తూ 53,54 డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, టిడ్కో ఇళ్ల కాలనీ, జగనన్న ఇళ్ల కాలనీ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థి మూలం రమేష్ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచుతులని, విద్యార్థి దశ నుంచి పెద ప్రజల అభ్యున్నతికోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన వ్యక్తి అన్నారు. కౌన్సిలర్లుగా పనిచేసిన సమయం నుంచి పేద ప్రజల సమస్యలపై, మహిళల సమస్యలపై పనిచేసి పాటుపడిన వ్యక్తి, ప్రస్తుతం నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారని, అటువంటి వ్యక్తిని ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించి చట్టసభలకు పంపిం చాలన్నారు. ప్రస్తుత సమయంలో ఇటువంటి వ్యక్తులు చట్టసభలకు ఎంతో అవసరమని, ప్రజాగళం చట్టసభల్లో వినిపించాలన్నా, ప్రజా సమస్యలకు పరిష్కారం లభించాల న్నా ఇటువంటి నాయకులను ప్రజలు అవకాశం కల్పించాలన్నారు. ప్రజలు వైసిపి, టిడిపి, జనసేన పార్టీల్లో ఏ ఒక్క పార్టీకి ఓటు వేసినా అది బిజెపి ఖాతాలో పడుతుందన్నారు. అందు వల్ల ప్రజలకు ఏ మాత్రమూ మేలు జరగడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోని వైసిపి మూడు రాజధానలు తీసుకొస్తామని ఓపక్క చెబుతుందని, టిడిపి అమరావతిలో రాజధాని నిర్మాణం చేస్తామని ప్రకటిస్తు న్నప్పటికీ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేశాయన్నారు. అనంతరం నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. ముఖ్యంగా మహిళా సమ స్యలపై సిపిఎం అనునిత్యం పనిచేస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం పట్టణ సంస్కరణల పేరుతో, విద్యుత్ సంస్కరణల పేరుతో ఆర్థిక భారాలు మోపేందుకు సిద్ధపడితే వాటిని తూచాతప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిం దన్నారు. 2014,2019లో జరిగిన ఎన్నికల ప్రచా రంలో బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ▶ 2లో

ప్రచారంలో మాట్లాడుతున్న ఇండియా బ్లాక్ సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

నేటితో మైకులు గప్..చుప్..!

- సాయంత్రం 6గంటలకు ప్రచారానికి తెర
- పోలింగ్ అధికారుల ఏర్పాట్లు
- నిఘా పెంచిన పోలీసులు

సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార పర్వం చివరికి చేరింది. నేటి సాయంత్రం 6 గంటలకు మైక్‌లు మూగబోనున్నాయి. గత నెల 18వ తేదీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అప్పటి నుంచి వివిధ పార్టీ అభ్యర్థులు ప్రచారం ఉధృతం చేశారు. అంతకు ముందే నెలరోజుల నుంచి ప్రచారంలోని అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. సిపిఎం, టిడిపి, వైసిపి, జనసేన,కాంగ్రెస్ అగ్రనేతలు ప్రచారంలో పాల్గొన్నారు. తీవ్రమైన ఎండలు ఓ వైపు, ఎన్నికల నిర్వహణ నాలుగో విడత కావడంతో ప్రచారానికి ఎక్కువ సమయం తీసుకుంది. అన్ని పార్టీల అభ్యర్థుల ప్రచారంలో అపసోపాలు పడ్డారు. ఎన్నికల నిర్వహణ ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో ఇబ్బందులు పడ్డారు. పోలింగ్‌కు 48 గంటల ముందుకు ప్రచారం ముగియనుండడంతో నేటి సాయంత్రం 6 గంటలకు మైక్ ప్రచారం నిలిపేయాలని అధికారులు ఆదేశించారు. అతి తక్కువ మంది గడప గడప ప్రచారం నిర్వహించుకోవచ్చు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. ఈనెల 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 18న నోటిఫికేషన్ విడుదల చేసినప్పటి నుంచి సిపిఎం, కాంగ్రెస్, టిడిపి, జనసేన నేతలు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇండియా బ్లాక్ తరపున సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులు దేశానికి టిడిపి, జనసేన,వైసిపి, బిజెపి ప్రమాదాన్ని వివరించారు. వైసిపి ఇప్పటి వరకు అమలు చేసిన నవరత్నాలు మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేస్తామనే ప్రచాం చేసుకుంది. టిడిపి, జనసేన నేతలు వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో అత్యంత ఖరీదైన ఎన్నికలుగా చెబుతున్నారు. నాలుగో విడత పోలింగ్ జరగడం, ప్రచార సమయం భారీగా పెరిగి పోవడంతో జనసమీకరణ, నగదు, మద్యం పంపిణీ వాటికి పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులు మాత్రమే అతితక్కువ ఖర్చుతో ప్రచారం ముగించారు. నెల్లూరు నగరంలో సిపిఎం అభ్యర్థిగా పోటీచేస్తున్న మూలం రమేష్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రచారం చేశారు. నర్తకి సెంటర్‌లో బహిరంగ సభలో పాల్గొన్నారు.ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అనేక సార్లు పర్యటించారు. నగరంలో నిర్వహించిన రోడ్‌షో ఆపార్టీకి అభ్యర్థికి ఎంతో ఉపయోగ పడింది. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు కోసం ఆపార్టీ సీనియర్ నేతలు రంగంలోకి వచ్చారు. విసికె, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. వైసిపి అభ్యర్థుల కోసం సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాల్గొ న్నారు. కందుకూరులో బుర్రా మధ ుసూధన్ రావు, నెల్లూరు నగరంలో ఖలీల్ అహ్మద్, ఎంపి ▶ 2లో

ప్రచారం చేస్తున్న వైసిపి అభ్యర్థులు

ప్రచారం చేస్తున్న టిడిపి కూటమి అభ్యర్థులు

ఇంటూరి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- ఉలవపాడు

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని భీమవరం, ఎల్ రాజుపాలెం, కష్టాపురం గ్రామాల్లో కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ప్రచారం చేశారు. భీమవరం గ్రామంలో ప్రజల ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎడ్ల బండి పై నాగేశ్వరావు గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. భీమవరం గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన 25 కుటుంబాల వారికి వడ్డీ పాలెం 10 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కష్టా పురం మామ పార్టీ అధ్యక్షుడు జాజుల రవి ▶ 2లో

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి :పెత్తందార్లకు కొమ్ముకాస్తున్న చంద్రబాబు నాయుడుకి పేదల పక్షం అండగా నిలబడుతున్న జగన్మోహన్ రెడ్డికి మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో సంస్కారం వైపు ప్రజలందరూ మద్దతు తెలిపాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముసునూరులోని 14,15 వార్డులలో శ్రీశైలం బోర్డు సభ్యులు కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి మంచి మెజారిటీతో ముఖ్య మంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అక్రమ మైనింగ్ రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో రూ 400 కోట్ల రూపాయల అవినీతి దోపిడీ చేసిన వ్యక్తి టిడిపి అభ్యర్థి ▶ 2లో

ప్రచారంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

▶ 8లో

రూ.9.25లక్షల నగదు స్వాధీనం

▶ 8లో

ఓటర్లను చైతన్యపరచడమే లక్ష్యం

▶ 8లో

అయ్యో బాబోయ్..ఇవేమి ఎన్నికలు..!

ఓటర్లకు భారీగా తాయిలాలు - దేశంలోనే అత్యంత ఖరీదైనవిగా ప్రచారం

సార్వత్రిక ఎన్నికల ఊహాకందడం లేదు. భవిష్యత్తులో సామాన్య వ్యక్తులు ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలు ఏ మాత్రమూ లేవని ఈ ఎన్నికలు నిరూపిస్తున్నాయి. పోలింగ్ దగ్గరకు రావడంతో ఇప్పటి వరకు పెట్టిన ఖర్చు అభ్యర్థులకు కోట్ల రూపాయలు దాటిపోయాయి. ఇప్పుడు ఓటర్లకు తాయిలాలకు రూ.20 నుంచి రూ.40 కోట్లు వరకు ఒక్కో నియోజకవర్గంలో టిడిపి, వైసిపి అభ్యర్థులు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకరిని చూసి, మరొకరు అప్పులు చేసి మరీ నగదు పంపిణీకి సిద్ధమైనట్లు సమాచారం. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపికి ఈ ఎన్నికలు చావో, రేవో కావడంతో అధినేతల ఆదేశాలతో పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నారు.తమ గ్రామాలకు, తమ ప్రాంతాల్లో నగదు పంపకాలు జగలేదని నేరుగా అభ్యర్థులకే ఫోన్లు చేసి చెబుతుండడం ఆందోళనలు చెందుతున్నట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలు చివరి దశకు చేరుకున్నాయి. పోలింగ్‌కు సమయం దగ్గర పడడంతో వైసిపి, టిడిపిల అభ్యర్థులు ప్రలోబాలకు తెరతీశారు. ప్రచారం కోసం ఎక్కువ సమయం పట్టడంతో పెద్ద మొత్తంలో ఖర్చుచేసినట్లు తెలుస్తోంది. సుమారు రెండు నెలల పాటు ప్రచారాలు, సభలు, సమావేశాలు నిర్వహించారు. జనాలను తరలించడానికి, భోజనాలు, ఇతర ఖర్చుల కోసం పెద్ద మొత్తంలో ఖర్చులు పెట్టారు. వైసిపి నేతలను టిడిపిలోకి, టిడిపి నేతలను వైసిపిలోకి తీసు కోడానికి భారీగా ఖర్చుపెట్టి కొనుగోళ్లు చేశారని తెలుస్తోంది. ప్రతి రోజూ ఇది ఒక తంతుగా సాగింది. శుక్రవారం ఉదయం నుంచి టిడిపి, వైసిపి ప్రలోబాలకు తెరతీసినట్లు ▶ 2లో

అయ్యో బాబోయ్..ఇవేమి ఎన్నికలు..!

మొదటి పేజీ తరువాయి

సమాచారం. జిల్లాలోని ఎనిమిది నియోజవర్గాల్లో ఓటర్లను తమవైపు తిప్పుకోడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.కందుకూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఓటుకు రూ.2 వేలు, వైసిపి అభ్యర్థి ఓటుకు రూ.2 వేలు చొప్పున పంపిణీ చేసినట్లు సమాచారం. ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి, వైసిపి నేతలు మాట్లాడుకొని ఓటుకు రూ.1500 చొప్పున పంపిణీ ప్రారంభించినట్లు ప్రచారం సాగుతోంది. కోవూరులో టిడిపి అభ్యర్థి తరపున రూ.2500, వైసిపి అభ్యర్థి తరపున రూ.2వేలు పంపకాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు నగరం జిల్లాలోనే భారీగా ఖర్చుచేస్తున్నట్లు సమాచారం. టిడిపి అభ్యర్థి రూ.3 వేలు, వైసిపి అభ్యర్థి రూ.2 వేలు చొప్పున తాయిలు ప్రకటించి అందజేస్తున్నట్లు తెలిసింది.కొన్ని చోట్ల పరిస్థితులనుబట్టి ధరలు పెంచారని తెలిసింది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టిడిపి, వైసిపి అభ్యర్థులు రూ.2వేల చొప్పున పంపకాలు మొదలు పెట్టారని సమాచారం. ఆత్మకూరులో వైసిపి, టిడిపి అభ్యర్థులు రెండు వేలు చొప్పున, సర్వేపల్లిలో టిడిపి, వైసిపి అభ్యర్థులు రెండు చొప్పున పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. జిల్లా వ్యాపితంగా ఒక్కో నియోజకర్గంలో ఒక్కో పార్టీ అభ్యర్థులు రూ.20 నుంచి రూ.40 కోట్ల మేర ఖర్చుచేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. కొన్నిచోట్ల ఆయా పార్టీల నేతలు చేతివాటం ప్రదర్శిస్తుండడంతో అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత వాతావరణంలో జరిగాల్సిన ఎన్నికలు , నగదే ప్రధానంగా మారింది. ఈ ఎన్నికల్లో టిడిపి, వైసిపి నేతలు కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్దఎత్తున పోటీ చేస్తుండడంతో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని ఎన్నికలు ఖరీదుగా మారాయి. భవిష్యత్తులో సాధారణ వ్యక్తులు ఇక్కడ నుంచి పోటీచేయాలంటేనే భయపడే పరిస్థితులు తీసుకొచ్చారు. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా రాజకీయ పరిశీలకులంటున్నారు. ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలి.

నేటితో మైకులు గప్.. చుప్..!

మొదటి పేజీ తరువాయి

విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి కోసం ప్రత్యేకంగా టైమ్ కేటాయించి ప్రచారం చేశారు. కావలి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రాంతంలో సిద్ధం సభ ఏర్పాటు చేశారు. ఇది పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. టిడిపి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన నేతల పవన్‌కళ్యాణ్, నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ ప్రచారం చేశారు. చంద్రబాబునాయుడు పొదలకూరు, కావలి, వింజమూరు, నెల్లూరు ప్రాంతాల్లో పర్యటించారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబుతో కలిసి నగరంలో చేపట్టిన రోడ్‌షో కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. నారా లోకేష్ నెల్లూరు నగరంలో యువగళం సభ నిర్వహించారు. సినీహీరో నందమూరి బాలకృష్ణ కావలి, కందుకూరు, నెల్లూరు నగరాల్లో రోడ్‌షో నిర్వహించారు. అన్ని పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. నేటి సాయంత్రంతో మైకులు గప్ చుప్ కానున్నాయి. ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు ఇంటింటికి వెళ్లి ఓటు అడిగే అవకాశం కల్పించారు. పోలింగ్ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. పోలీసులు నిఘా పెంచారు. మరో వైపు రాజకీయ పార్టీలు ప్రలోబాలకు తెరలేపాయి. ఓటర్లకు నోటు ఆశచూ పుతున్నాయి. అధికారులు మాత్రం మౌనంగా ఉండిపోయారు. ఓటరు స్లిప్పులు 85 శాతం వరకు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. తమ ఓటు ఎక్కడుందోననే విచారించుకుంటున్నారు. ఓటర్లు ఇతర ప్రాంతాలను ఇక్కడకు రాడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ప్రజల కోసం పనిచేసేవారిని ఆదరించండి..!

మొదటి పేజీ తరువాయి :

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతామని హామీల వర్షం కురిపించాయన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిపోయిందని, ఆ ప్రమాదం నుంచి కాపాడుకోవాలంటే ఈ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ పార్టీల అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గసభ్యులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ అనునిత్యం ప్రజలమధ్యలోనే ఉంటూ పనిచేసే నాయకుడికి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. 53,54 డివిజన్ పరిధిలో సుమారు 40 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీలు, ఇటీవల ఏర్పడ్డ టిడ్కో ఇళ్ల కాలనీ, జగనన్న ఇళ్ల కాలనీ ప్రాంతాల్లో వరదలు సంభవించిన సమయంలో, ప్రభుత్వం సంస్కరణల పేరుతో ఆర్థిక భారాలు మోపిన సమయంలో, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా, డీజిల్,పెట్రోల్, గ్యాస్ ధరలు పెరిగినా ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వంతో పోరాడే ఏకైక పార్టీ సిపిఎం మాత్రమే అన్నారు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో సారా వ్యతిరేక ఉద్యమానికి, అక్షరాస్యత ఉద్యమానికి అండగా నిలిచి ప్రజల పక్షాన నిలిచిన అప్పటి కలెక్టర్ కె.రాజు తన విధులకు రాజీనామా చేసి ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారని, ఆయన ఎన్నికల గుర్తు హస్తం పై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, ఐద్వా నాయకురాలు కె.పద్మ, 53వ డివిజన్ శాఖ కార్యదర్శి నక్కా వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా నాయకులు లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి :

కావ్య కృష్ణారెడ్డి అని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు రాష్ట్ర వైఎస్ జగన్ సేవా సమితి అధ్యక్షులు కూనం రాఘవరెడ్డి, కలికి ప్రభాకర్ రెడ్డి, అమర్ రెడ్డి, పూనూరు శివకుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మందా శ్రీనివాసులు,మందా మధు, వెంకటరమణయ్య, కత్తి రత్నం వైసిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం వైసిపికి చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారి పాలెంలో... జంపాల శివ, శ్రీను ఆధ్వర్యంలో కోలారుపల్లి రమేష్, వేణు, కామేపల్లి నరేష్, వెంకటేశ్వర్లు, పొందూరు వేణు, ఇంకా పది కుటుంబాలవారు టిడిపిలో చేరారు.కందుకూరు మండలం జిల్లెలమూడి గ్రామంనుంచి రావెళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పి మాలకొండారెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇంకా పది కుటుంబాలు పార్టీలో చేరాయి. బోయపాటి రమేష్, లక్ష్మీనారాయణ, చెంచురామయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.వలేటివారిపాలెం మండలం

సింగమనేనిపల్లి గ్రామానికి చెందిన గౌడ పేరు రూబెన్, అగస్టిన్ బాబు, మాలాద్రి, గౌడ ప్రసాద్, లింగయ్య, ఎండ్లూరి పేరు యోబు, గౌడపేరు నాగయ్యలు పార్టీలోకి చేరారు. గ్రామ సర్పంచి అత్తోట వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గరికపాటి సురేంద్ర, బత్తిన మాల్యాద్రి, గౌడ పేరు ప్రసాదు, కసుకుర్తి నవరత్నం పాల్గొన్నారు. గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం గ్రామం నుంచి అక్కిలగుంట చిన్న కొండయ్య తదితరులు పార్టీలోకి చేరారు.గుడ్లూరు మండలం స్వర్ణాజీపురం గ్రామంలో పి.ఏసోబు, నాగేంద్ర, జి .సుబ్బారావు, చిన్నా, వై.తరుణ్, జి.చైతన్య, పి.మహేంద్ర, వై. మోహనరావు, బుజ్జి, శోభ, పి.వేణు, మేరీ, జే. మరియమ్మ, పి.సుశీలమ్మ, కట్టా శ్రీనివాసులు, చినకొండయ్య, అంకయ్య, బంగారమ్మ, గణేష్, సిహెచ్. మాలకొండయ్య, పి.దావీదు, జి.మైనార్, జి.లాజర్ తదితరులు పార్టీలో చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు సందీప్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకు వేణు, పార్టీ నాయకులు మేకల మాల్యాద్రి ఉమ్మడిపోలు కోటేశ్వరరావు, స్టీఫెన్, కాకు నాగేశ్వరరావు ఉన్నారు.

పోలింగ్ సిబ్బందికి బస్సులు

ప్రజాశక్తి-కందుకూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ విధులు కేటాయించబడి కందుకూరు నుంచి వెంకటగిరి వెళ్లనున్న పోలింగ్ సిబ్బందికి నెల్లూరు మెయిన్ బస్టాండులో లింక్ బస్సులు ఏర్పాటు చేసినట్లుజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ బస్టాండ్ల నుండి సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లనున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులు లేకుండా సులభంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా అన్ని మార్గాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ ఉదయం 6 గంటలకు సంబంధిత బస్టాండ్ల నుండి బస్సులు బయలుదేరతాయన్నారు.

ఇంటూరి ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి :

చక్రవర్తుల విజయకుమార్, కష్టాపురం సర్పంచ్ మందార హనుమంతరావు, జనసేన పార్టీ నాయకులు దేవుండ్ల భాస్కర్, తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతి, వెంకట రామరాజు, కోటిరెడ్డి, కష్టారెడ్డి, శ్రీనివాసు రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతుగా.. ఆయన సతీమణి సౌజన్య శుక్రవారం సాయంత్రం లింగసముద్రం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని లింగసముద్రం, జంగారెడ్డిపాలెం, రామకష్టాపురం, బలిజపాలెం, అంబేద్కర్ నగర్, జంపాలవారిపాలెం ప్రాంతాల్లో శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. సౌజన్య మాట్లాడుతూ... నాగేశ్వరరావు గారు కందుకూరు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, సమస్యలపై మీ అందరికీ అండగా పోరాటం చేశారని గుర్తు చేశారు. నాగేశ్వరరావును ఆదరించాలని కోరారు. .కూటమి మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ రాబోయే ప్రభుత్వంలో ఈ పథకాలన్నీ చంద్రబాబు నాయుడు తప్పక అమలు చేస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.టిడిపి, జనసేన నాయకులు అడపా రంగయ్య, ఎలిపాటి పుల్లయ్య, బొజ్జ శ్రీను, అర్థాకుల సత్యం, బింకం శేషయ్య,కిలారి రమణయ్య, కొట్టే నారాయణ, అడపా రంజన్, , కొట్టే శేషు, బింకం శేషయ్య, మైలా రామ్ కేశవులు, కొణిదల శ్రీను, మాజీ పూరిమిట్ల బాలకోటయ్య, పూరిమిట్ల గుర్నాథం, తోపురి రమేష్,బొప్ప మాల్యాద్రి ఉన్నారు.

లింగసముద్రంలో..

ప్రజాశక్తి-గుడ్లూరు : టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని గెలిపించాలని ఆయన కుమారుడు ఇంటూరి సందీప్ విజ్ఞప్తి చేశారు. గుడ్లూరు లోని ముస్లిం కాలనీలో జండా చెట్టు దగ్గర ఏర్పాటు చేసిన వేదికపై సందీప్ శుక్రవారం ప్రసంగించారు. ముస్లిం సోదరులందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. సభకి గుడ్లూరు మండలం తెలుగుదేశం అధ్యక్షులు జనిగర్ల నాగరాజు అధ్యక్షత వహించారు. కందుకూరు ఏఎంసీ మాజీ అధ్యక్షులు చెరుకూరి సూర్యనారాయణ, మాజీ ఎంపీపీ కావలి ఏసుదాసు మాట్లాడారు.కొందరు ముస్లిం సోదరులు తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ ఇంటూరి సందీప్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మూడు రోజుల్లో జరగబోయే అసెంబ్లీ ,పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి ఏమి రెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని గెలిపించాలని కోరారు.

తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో..

కందుకూరు : తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు,సింగమనేనిపల్లె,కూనిపాలెం,కలవల్ల లింగసముద్రం మండలంలోని ఆర్ఆర్ పాలెం గ్రామాల్లో ప్రచారం చేశారు. మేము సైతం - మన రాష్ట్రం కోసం అంటూ... రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులను గ్రామస్తులకు వివరించారు. చంద్రబాబు నాయుడు యువతకు ఉద్యోగాలు కల్పిస్తే, జగన్ వచ్చాక వారిని మత్తు పదార్థాలకు బానిసలు చేశారని విమర్శించారు. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి కియా లాంటి కంపెనీలను ఏర్పాటు చేసిన విజనరీ లీడర్ మన చంద్రబాబునాయుడు అని తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక వివరించారు. ఈసారి ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యులు ఘట్టమనేని అఖిల, మందలపు బ్రహ్మనాయుడు, చల్లా మల్లేష్,బింకం నాగేంద్రబాబు, చింతగుంపల మహేంద్ర, చింతగుంపల ముఖేష్, పల్లపోతు వెంగళరావు, నల్లమోతు సుబ్బారావు, చొప్పర రాఘవులు, పాలేటి నరేంద్ర,దామా సురేష్,నేతి మనోహర్ ఉన్నారు.

Format C-1

FOR POLITICAL PARTY TO PUBLISH IN WEB SITE, NEWS PAPERS, TV

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Honourable Supreme Court in WP (Civil) No.536 of 2011. (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **MEKAPATI RAJA GOPAL REDDY**
2-23 A, Bramhanapalli, Marripadu Mandal,
SPSR Nellore District.

Name of the Political Party : **YUVAJANA SRAMIK RYTHU CONGRESS (YSRCP)**

Name of the Election : **APLA, 123-UDAYAGIRI**

Name of the State : **ANDHRA PRADESH.**

I, **MEKAPATI RAJA GOPAL REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Cr.No.	Sec of Law	Police Station	Present Status
1.	Cr No. 51/2015 Dated 13-04-2015	Under Section 304 (A) IPC	Dagadarthi Police Station SPSR Nellore District	The Matter pertains to an accidental death (Electric Shock) of a daily wage laborer hired by Prasad. Prasad was a Subcontractor to M/s VDB Projects. A Police case was registered against Prasad (A-1) and Mr. Prabhakar Reddy, Site Manager, VDB Projects. (A-2) The police initially filed Charge Sheet aginst A1 and A2 under 304 (A) IPC in CC No. 499 of 2015 In 2017 VDB Projects Pvt Ltd. Represented by Mekapati Rajagopal Reddy was impleaded as A3 in CC 104 of 2017 The matter is being Contested.
2.	Cr No. 184/2012	Under Section 420, 452, 506 & Section 34 of IPC	II Town Police Station Nellore	This case is based on a private complaint filed by Mr. K.V Sanath Kumar Reddy Under section 190 of Cr. P.C Read with 420, 452, 506 & Section 34 of IPC seeking to refer his complaint filed to the police authorities for investigation U/Sec 156 (3) of Cr. PC and deal with accused according to law for the offences punishable U/sec 420. The police in their report have stated that the subject matter of the complaint is civil dispute in nature and also time bared. The complainant filed protest petitions Vide CF No.1318/2014 The case taken cognizance by Hon'ble IInd AJFMC at Nellore Vide CC No.95/2016 and Renumbered vide New CC No.49/2018 after being transferred to Hon'ble Judge, Spl. Court for Trial of cases relating to Elected MP's and MLA's A Squash petition has been filed U/Sec 482 of High Court of Judicature at Hyderabad for the state of Telangana and the state of Andhra Pradesh vide Crl.M.P. No.6197/2017 in Crl.M.P No. 6082/2017 and the Hon'ble court stayed the matter and the case is pending before Hon'ble High court of Andhra Pradesh.
3.	Cr No. 0289/2018	Under Section of 482, 420 of IPC	Puttenahalli Police Station, Bengaluru, Karnataka	The matter relates to contractual disputes between M/s VDB Projects and Zabulon Athisayam. A private complaint was filed by Mr Zabulon Athisyan under section of 420 of the IPC. M/s VDB Projects Pvt Ltd approached highcourt of Karnataka and filed CRLP.3389/2019.The Hon'ble High court of Karnataka stayed the proceedings in Cr No 0289/2018. The matter is pending.
4.	CC NI 10513/2022	Under Section 138 and 142 of N.I. Act	VIII Metropolitan Magistrate Hyderabad	The matter relates to Payment through Cheques according to terms of Supply contract between K.Venkateswar Rao & Company and M/s VDB Projects Pvt Ltd. The allegation of petitioner are denied and the matter is being contested
5.	CC 51385/ 2015	Under Section 138 and 142 of N.I.Act	Judicial Magistrate of 1st Class, Kovur	The matter relates to Payment through Cheques according to terms of Civil contract between P.Krishna Reddy and M/s VDB Projects Pvt Ltd. The allegation of petitioner are denied and the matter is being contested.

(B) Details about cases of conviction for criminal offences

Sl.	Name of the court & Date (s) of orders	Description of Offences (s) & punishment imposed	Maximum punshment imposed
	Not Applicable	**Not Applicable**	**Not Applicable**

Sd./- **MEKAPATI RAJA GOPAL REDDY**
MLA CONTESTING CANDIDATE, UDAYAGIRI -123
SPSR NELLORE DISTRICT.

టిడిపిని ఆదరించండి...!

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

నారా చంద్రబాబు నాయుడు తోనే అభివద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతాయని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ డివిజన్ కి చెందిన వైసీపీ ముఖ్యనేత కొలను సుధీర్ రెడ్డి రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ లో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటును టిడిపికి వేయాలన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రజలు టిడిపి వైపుకు వలసలు వస్తున్నారని ఎన్నికల సమయంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని ఆయన కోరారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

వైసిపి పాదయాత్ర

ప్రజాశక్తి-నెల్లూరు

పట్టణంలోని వైసిపి నాయకులు విఆర్‌సి వద్ద పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రలో నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు నగర అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో అందించిన సుపరిపాలన, రానున్న ఐదేళ్లలో చేపట్టే సంక్షేమ, నెల్లూరు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా విడుదల చేసిన మేనిఫెస్టో మొదలగు అంశాలపై ప్రజలను చైతన్య పరిచే క్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు, యువకులు,కార్యకర్తలు.పాల్గొన్న విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు..ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించాలని కోరారు.

పాదయాత్ర చేస్తున్న దృశ్యం

ప్రజలకు అందుబాటులో ఉంటా

ప్రజాశక్తి-కావలి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కావలి అసెంబ్లీ కి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను 'గ్లాసు 'గుర్తు పై ఓట్లు వేసి, అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పసుపులేటి సుధాకర్ అభ్యర్థించారు. శుక్రవారం అయన పట్టణంలో విస్తత ఎన్నికల ప్రచారం గావించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను గెలిస్తే కావలి నియోజక వర్గాన్ని అధికారికంగా అభివృద్ధి చేస్తానని, ఓడితే గతంలో లాగా ప్రజలకు ఒక సేవకుడిగా సేవలు అందిస్తానని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. తను రాజకీయాల్లోకి రాకమునుపే నియోజకవర్గం వ్యాప్తంగా తాను విస్తతంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని, రాజకీయాల్లోకి వచ్చి పదవుల్లో ఉంటే ప్రజలకు మరింత సేవచేయడానికి అవకాశముంటుందని సంకల్పంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రతినిధిగా పోటీ చేస్తున్న తనకు ప్రజలందరూ మద్దతు ఇచ్చి, గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో అయన సతీమణి పసుపులేటి సుగుణమ్మ, కోట వెంకట్, బెల్లం కొండ వెంకటే శ్వర్లు, దావులూరి శాంసన్, తదితరులు పాల్గొన్నార

మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్

ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోండి

ప్రజాశక్తి-కావలి.

ప్రతి ఒక్కరూ డబ్బు , సారాయి లాంటి ఏ ప్రలోభాలకు లొంగ కుండా తమ ఓటుహక్కును తప్పకుండా వినియోగించు కొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేత మవుతుందని సొసైటీ ఫర్ సోషల్ చేంజ్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అయన మీడియా తో మాట్లాడుతూ,"మీ కంటే ముందు మీ ఓటును వేరొకరు వినియోగించుకుని ఉంటే , "టెండర్ ఓటు " అడిగి మీ ఓటు హక్కును వినియోగించు కోండన్నారు . టెండర్ ఓట్లు 14 శాతానికి మించితే, ఆ బూతులో తిరిగి పోలింగ్ జరుపుతా రన్నారు. పోలింగ్ బూతులకు పోయేసరికి , ఓటర్ లిస్టులో మీ పేరు లేకపోతే, ఆధార్ కార్డు కాని , ఓటరు గుర్తింపు కార్డు కాని చూపించి సెక్షన్ 49ఏ కింద "చాలంజ్ ఓటు " అడిగి వినియోగించుకోండన్నారు. ఈ మెసేజ్ అందరికీ తెలియాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు,ఓట్ల అక్రమాలు అరికట్టేందుకు మన వంతు బాధ్యత నిర్వహించుతామని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
శనివారం 11 మే 2024

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేవూరు శ్రీధర్‌రెడ్డి

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 2009లో మండలం ఉదయగిరి నియోజకవర్గంలో ఉండేదని, డీలిమిటేషన్ తర్వాత ఆత్మకూరు నియోజకవర్గంలో కలిపారన్నారు. ఈ ఎన్నికలు క్రియాశీలకమైనవని ఓటు ఎవరికీ.. ఎందుకు.. ఎలా వెయ్యాలి.. అనే అవసరం వచ్చింది. నేడు భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి మార్చివేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. మోడీ, అమిత్ షా కులమతాల మధ్య చిచ్చుపెట్టి చీల్చి చెండాడుతున్నారని విమర్శించారు. భారతదేశానికి పదేళ్ల నుండి బిజెపి శని పట్టిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో సైకో ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టిన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి ఏం మేలు జరిగిందని ప్రశ్నించారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ పార్టీపై బిజెపి అపోహలు సృష్టించి ప్రజలు నమ్మేలా చేసిందన్నారు. రాష్ట్ర విభజనకు అన్ని పార్టీలు సహకరించాయని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపడం సరికాదన్నారు. పదేళ్లపాటు రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇస్తామని రంకెలు వేసిన ఎక్కడున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆత్మకూరు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీ చేసి, ఆర్‌డిఒ కార్యాలయం ఏర్పాటు చేసి, 100పడకల ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల, వేల కోట్లు ఖర్చు పెట్టి ఆత్మకూరు చేజర్లను కలుపుతూ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. సోమశిల హై లెవెల్ కెనాల్ కూడా తీసుకు వచ్చామన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం కెనాల్ డబ్బులను కాంట్రాక్టర్లు దోచుకు తినిందన్నారు. రాబోయే ప్రభుత్వాలు విచారణ చేయాల్సిన అవసరముందన్నారు. ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు 1988 నుండి 1992 వరకు సుదీర్ఘకాలం పాటు జిల్లా కలెక్టర్‌గా పనిచేసి జిల్లా ప్రజలకు ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేశారన్నారు. అనంతరం నెల్లూరు ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు సతీమణి డాక్టర్ దమయంతి మాట్లాడుతూ జిల్లాకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి మంచిపేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజుకు ఓటర్లు హస్తం గుర్తుపై తమ ఓటు ముద్ర వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, జెవివి జిల్లా అధ్యక్షుడు వేము పెంచలయ్య, మండల కార్యదర్శి రహంతుల్లా, సిపిఐ వ్యవసాయ కార్యదర్శి గంగినేని నారాయణ, కాంగ్రెస్ నాయకులు అరుణ, షబ్బీర్, ఐద్వా మహిళా నాయకురాళ్లు శ్యామలమ్మ, ప్రమీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టంకట్టండి.. : మేకపాటి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజలకు అభివాదం చేస్తున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంక్షేమం అంటే వైసిపి ప్రభుత్వమని, నమ్మకం అంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ప్రజలందరూ నమ్ముతున్నారని, గడిచిన ఐదు సంవత్సరాలలో జగనన్న అందజేసిన సంక్షేమాన్ని చూసిన ప్రజలందరూ మళ్లీ సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బట్టేపాడు గ్రామంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంఎల్‌ఎ మేకపాటికి అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లిన ఆయన ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలో 99శాతం హామీలు నెరవేర్చిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందించిన తీరు దేశానికే ఆదర్శమన్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా అన్ని వర్గాల్లోని ప్రజలకు లబ్ధి జరిగిందన్నారు. ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వాటిని మనమంతా తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజలు మరింత బాగుండాలంటే మళ్లీ వైసిపినే అధికారంలోకి రావాలన్నారు. ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజలందరి కష్టాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి జగనన్న మేనిఫెస్టోను దేశంలోనే అందరూ హర్షించారని, ఆయన అమలు చేసిన తీరుతో వారు సైతం పథకాలను అమలు చేసేందుకు సన్నాహాలు చేశారని, అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం జగనన్నకు తెలియదని, ఆయన చెయ్యగలిగింది మాత్రమే చెబుతాడన్నారు. 2014-2019లో 600 హామీలిచ్చిన చంద్రబాబు వాటిలో ఎన్నింటిని నెరవేర్చాడో మళ్లీ ఓటు అడిగేందుకు వస్తున్న వారిని అడగాలని, 2019-24 వరకు తాము ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి ప్రజల వద్దకు ధైర్యంగా ఓటు అడిగేందుకు వస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ అనేకానేక పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని, అందరం బాగుండాలంటే మళ్లీ వైసిపినే అధికారంలోకి తీసుకురావాల్సిన అవశ్యకత ఉందని, 13న జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, ఎంఎల్‌ఎగా పోటీ చేస్తున్న తనను, ఎంపిగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, బొమ్మిరెడ్డి తారక్‌నాథ్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, తదితరులున్నారు.

మద్యం విక్రయంలో నిబంధనలు బేఖాతరు..

- మద్యం కోసం మందుబాబులు తోపులాట

మద్యం షాపు ఎదుట బారులుదీరిన మందుబాబులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎన్నికల నిబంధనలను ప్రభుత్వం మద్యం దుకాణాల సిబ్బంది మద్యం విక్రయాలలో ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. దాంతో వాగ్వివాదాలు, తోపులాటకు దారితీస్తున్నాయి. తాజాగా వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి మద్యం దుకాణ షాపు వద్ద శుక్రవారం మద్యం కోసం మద్యం ప్రియులు బారులు తీరారు. అదే సమయంలో కొంతమంది నాయకులు వాళ్ల తెలివితేటలను ఉపయోగించి మద్యం తీసుకుంటుండగా వరుస క్రమంలో ఉన్న మద్యం ప్రియులు ఇదెక్కడి విడ్డూరం అంటూ వారిపై విరుచుకుపడ్డారు. దాంతో వారి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని అది కాస్త తోపులాటకు దారితీసింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ కె.తిరుపతయ్య సంఘటనా స్థలానికి చేరుకొని అందరిని వరుస క్రమంలో ఉంచి మద్యం సిబ్బందితో మాట్లాడారు. నిబంధనలో అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఇస్తాను సారంగా గొలుసు దుకాణాలకు, నాయకులకు కట్టబెడితే మీ ఉద్యోగాలకే ముప్పు వస్తుందంటూ వారిని హెచ్చరించారు. వెంటనే ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారులు వచ్చి మద్యం ప్రియులు అక్కడ జరుగుతున్న తతంగాన్ని వివరించడంతో దుకాణంలో ఉన్న స్టాకును పరిశీలించారు. నిబంధనలకు లోబడి విక్రయించాలని, ఏమాత్రం నిబంధనలు అతిక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'కందుకూరు'లో ఆ మూడు కుటుంబాల హవా..

- ముగ్గురు మంత్రులు, ఒక స్పీకర్ అందించిన కందుకూరు - 8సార్లు కాంగ్రెస్, 2సార్లు టిడిపి, వైసిపి, స్వతంత్రులు గెలిచిన వైనం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలో ఆరంభం నుంచి మూడు కుటుంబాల అధిపత్యం నడుస్తోంది. ఆరంభంలో నలమోతు, దివి కుటుంబాల మధ్య పోరు నడిచింది. నలమోతు చెంచురామానాయుడు పోటీ చేసి విజయం సాధించారు. ఇప్పుడు అనంతరం దివి, మానుగుంట కుటుంబాల మధ్య సమరం ప్రారంభమైంది. మేనల్లుడైన పోతుల రామారావు కందుకూరు నుంచి పోటి చేసి గెలిచారు. అనతరం టిడిపి నుంచి బరిలోకి దిగగా, మానుగుంట మహీధర్ రెడ్డి వైసిపి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2024 ఎన్నికల బరిలో రెండు కొత్త ముకాలు తలపడుతున్నాయి. టిడిపి నుంచి ఇంటూరి నాగేశ్వరరావు, వైసిపి నుంచి బుర్రా మధుసూదన యాదవ్‌లు పోటీ చేస్తున్నారు.

మూడు కుటుంబాలదే ఆధిపత్యం

బలమైన వర్గలుగా ఉన్న కందుకూరు నియోజకవర్గంలో ఎవడు పోటీచేసినా అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందటం ఆనవాలం తీగా వస్తోంది. ఒక రాజకీయ పార్టీకి ఏడు దులేని పరిస్థితులు నెలకొన్నట్లు, స్థానికంగా అభ్యర్థులపై సానుభూతి పవనాలు వీయడం లాంటి ప్రత్యేక పరిస్థితులు ఏర్పడినా ఒకటి రెండు సందర్భాల్లో మినహా ఎప్పుడూ ఈ నియోజకవర్గంలో మెజారిటీ పది వేలకు మించకపోవడం ఇక్కడ ఓటర్లు విలక్షణ తీర్పును తెలియజేస్తోంది. కందుకూరు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఎన్నికల్లోనూ విలక్షణ తీర్పునిస్తున్నారు. 1955 నుండి 2014 వరకూ జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. మొత్తంగా మూడు కుటుంబాల మధ్య ఈ నియోజకవర్గ జకీయం నడిచింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 1972 వరకు రెండు దశాబ్దాల పాటు దివి కొండయ్య, నలమోతు చెంచురామానాయుడు కుటుంబాల మధ్య ఇక్కడ పోరు సాగింది. ఆతర్వాత వృద్ధాప్యంతో చెంచురామానాయుడు రాజకీయాలకు దూరం కావడంతో అప్పటి వరకూ ఆయన అనుచరుడిగా ఉన్న మానుగుంట ఆదినారాయణ రెడ్డి రంగప్రవేశం చేశారు. ఇక్కడి నుంచి దివి. మానుగుంట కుటుంబాల మధ్య పోటీ నడుస్తూ వచ్చింది. 2014 ఎన్నికలో టంగుటూరుకి చెంది పోతుల రామారావు దివి శివరాంపై పోటిచేసి విజయం సాదించారు. బుర్రా మధుసూదనరావు, ఇంటూరి నాగేశ్వరరావు పోటీచేస్తున్నరు. వీరిలో విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.

కందుకూరు నుంచి ముగ్గురికి మంత్రులుగా అవకాశం

కందుకూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన మూడు కుటుంబాలకు మంత్రులుగా అవకాశం దక్కింది. 1962 ఎన్నికలలో కందుకూరు నుంచి గెలుపొందిన చెంచురామానాయుడు తిరిగి 1967లోనూ విజయం సాదించారు. ఆ సమయంలో ఆయ న మంత్రిగా పనిచేశారు. 1978 ఎన్నికలలో మానుగుంట ఆదినారాయణ రెడ్డిపై గెలుపొందిన దివి కొండయ్య చౌదరి రాష్ట్ర మంత్రిగా, శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. ఆ తర్వాత కాలంలో ఒకసారి పోటీచేసి ఆదినారాయణ రెడ్డి చేతిలో ఓటమిపాలైన దివి కొండయ్య చౌదరి ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. ఆదినారాయణరెడ్డి వారసుడిగా రంగ ప్రవేశం చేసిన మానుగుంట మహీధర్ రెడ్డి నాలుగుసార్లు ఇక్కడ నుంచి పోటీచేసి విజయం సాధించడంతో పాటు 2011-14 మధ్య మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన ఆనంతరం నెలకొన్న పరిణామాల నేపథ్యంలో 2014 ఎన్నికలకు దూరంగా ఉన్న ఆయన 2019ఎన్నికలో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు.

కందుకూరు నుంచి ఇప్పటివరకు పోటీ చేసి గెలిచిన ఓడిన అభ్యర్థుల వివరాలు

అదినారాయణ రెడ్డి

దివి కోండయ్య చౌదరి

నలమోతు చెంచురామానాయుడు

మానుగుంట మహీధర్ రెడ్డి

దివి శివరాం

పోతుల రామారావు

1955 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్య చౌదరి స్వతంత్ర అభ్యర్థి రాయపాటి వెంకయ్యపై 7097 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1962 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నల్లమోతు చెంచు రామానాయుడు స్వతంత్ర పార్టీ అభ్యర్థి దివి కొండయ్య చౌదరి పై 1672 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం జరిగింది. 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నల్లమోతు చెంచు రామానాయుడు స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ వి వై కోటారెడ్డి పై 5812 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1972లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన మానుగుంట ఆదినారాయణ రెడ్డి చేతులో కాంగ్రెస్ అభ్యర్థి చెంచురామానాయుడు 5433 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 1978ఎన్నికలలలో కాంగ్రెస్ అభ్యర్థి దివి కొండయ్య చౌదరి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినా ఆదినారాయణ రెడ్డిపై 1285 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన ఎం ఆదినారాయణ రెడ్డి టిడిపి అభ్యర్థి గుత్తా వెంకటసుబ్బయ్యను ఓడించి 12385 ఓట్ల మెజార్టీ సాధించాడు. 1985 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన మానుగుంట ఆదినారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గుత్తా వెంకటసుబ్బయ్యను 1285 ఓట్ల మెజార్టీతో ఓడించారు. తండ్రి మరణం అనంతరం 1989లో ఎన్నికల బరిలోకి కాంగ్రెస్ అభ్యర్థిగా దిగిన మానుగుంట మహీధర్ రెడ్డి టిడిపి అభ్యర్థి మోరుబోయిన మాలకొండయ్య ఓడించి 10198 ఓట్ల మెజార్టీ కైవసం చేసుకున్నారు. 1994లో టిడిపి అభ్యర్థిగా రంగంలోకి దిగిన డాక్టర్ డివి శివరాం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మానుగుంట మహేందర్ రెడ్డిని ఓడించి 6025 ఓట్ల మెజార్టీని సాధించారు. 1999 ఎన్నికల్లో అప్పటికే శాసనసభ్యుడిగా ఉన్న డాక్టర్ దివి శివరాం టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన ఎం.మహీధర్ రెడ్డిని ఓడించారు. 1525 ఓట్లు మెజార్టీ శివరాం సాధించారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగిన మానుగుంట మహీధర్ రెడ్డి టిడిపి అభ్యర్థి దివి శివరాంను ఓడించారు. ఆ ఎన్నికల్లో మహీధర్ రెడ్డికి 7879 ఓట్ల మెజార్టీ వచ్చింది. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మానుగుట మహీధర్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయగా టిడిపి తరపున పోటీ చేసిన డాక్టర్ దివి శివరాంను ఓడించారు. మహీధర్ రెడ్డి కి 4243 ఓట్ల మెజార్టీ ఎన్నికల్లో వచ్చింది. 2014లో వైసీపీ అభ్యర్థిగా పోతుల రామారావు పోటీ చేయగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన దివి శివరాం పోతుల చేతిలో ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో 3806 ఓట్లు పోతుల రామారావుకు మెజార్టీ వచ్చింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మానుగుంట మహీధర్ రెడ్డి పోటీ చేశారు. తెలుగుదేశం అభ్యర్థిగా పోతుల రామారావు పోటీ చేయగా ఆ ఎన్నికల్లో మానుగుంట మహీధర్ రెడ్డి సుమారు 15వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

'ఆనం' ఆధ్వర్యంలో టిడిపిలోకి ఐవిఆర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి తన వర్గీయులతో కలిసి శుక్రవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక పంటవీధిలోని ఆయన నివాసంలో శుక్రవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో ముఖ్యుడుగా ఉన్న ఐవిఆర్ టిడిపి తీర్థం పుచ్చుకోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. రెడ్డి సామాజిక వర్గంలో ముఖ్య నేతగా సామాజిక వర్గాలలో అత్యంత ప్రజాదరణ కలిగిన రాజకీయ నేత ఇందూరు. వెంకటరమణారెడ్డి ఉన్నారు. వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి టిడిపిలో ఉన్నారు. మధ్యలో వైసిపిలోకి వెళ్లారు. అక్కడ ఇమడలేక తిరిగి టిడిపిలో చేరారన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ తగిన ప్రాధాన్యత లేనందువల్ల టిడిపిలో చేరానని తెలిపారు. ఆయనతోపాటు ఆయన అనుచరులు టిడిపిలో చేరారు. ఐవిఆర్ తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆయన అనుచరులు సంతోషం వ్యక్తం చేశారు. చిల్లకూరు రమణారెడ్డి, కోడూరు రామయ్య, గోరి సుల్తాన్, వెంకట్ మహేష్, శివరాజు, దొడ్ల హరికృష్ణ రెడ్డి, గౌస్ గౌస్ (గిడ్డ బచ్చా), షేక్ సర్దార్, షేక్ అమీర్ భాషా, నక్క సీనయ్య, సయ్యద్ ఖాజా రహమతుల్లా, అన్వర్, తదితరులు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డి, తాళ్లూరి గిరినాయుడు, కుడుముల సుధాకర్‌రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కరటంపాటి సుధాకర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

3వ డివిజన్‌లో

13వ డివిజన్‌లో

14వ డివిజన్‌లో

40వ డివిజన్‌లో

ఆలూరు తిరుపాల్ ఆధ్వర్యంలో..

స్టాన్‌హౌస్‌పేటలో..

కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, విసికె పార్టీలు బలపరిచిన సిపిఎం నెల్లూరు నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కె రాజు హస్తం గుర్తుపై గెలిపించాలని కోరుతూ సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పట్టణంలోని 40వ డివిజన్ లోని కొండ దిబ్బ, పొట్టి శ్రీరాములు బొమ్మ వీధి, కోనేటి మిట్ట (మూలాపేట) ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, ఎన్ మాలకొండయ్య, ఎస్‌కె ఖలీల్, ఏ మోహన్,. నిప్పో బాషా యు.గోపాల్, ఖాదర్‌బాషా, నారాయణరెడ్డి. సిహెచ్ నరసింహులు, సిహెచ్ శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి. కార్మికులు. తదితరులు పాల్గొన్నారు.49,50 డివిజన్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ ,సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, బుచ్చి మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, నాయకులు జి.సుధీర్, శ్రీపతి వెంకయ్య, వెగ్గోలు భాస్కర, శేషం సుదర్శన్, పోతంశెట్టి శ్రీనివాసులు, శ్యామ్ రావు, శేషయ్య, సత్యం, రసూల్ పాల్గొన్నారు.43, 14వ డివిజన్లలో ప్రచారం చేశారు.కోటమిట్ట ప్రాంతంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కె.సురేష్, రూరల్ కార్యదర్శి ఎం.సుధాకర్, షాన్వాజ్, శేఖర్, ఆటో కార్మికులు పాల్గొన్నారు. స్టోన్ హౌస్‌పేట ప్రాంతం, మెయిన్ రోడ్డు, తడికల బజార్ సెంటర్ ప్రాంతంలో రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు, ఆటో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. 11 డివిజన్ పరిధిలోని కొండారెడ్డి దిబ్బ, మేకలోళ్ల తోట, రాజుపాళెం రోడ్డు తదితర ప్రాంతాల్లో సిపిఎం కార్యకర్తలు ప్రచారం చేపట్టారు. 14వ డివిజన్ ప్రాంతంలో సిపిఎం అభ్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును ఆకాంక్షిస్తూ ఆయా ప్రాంత ప్రజలకు బ్యాలెట్ నమూనా కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు.

చేతి వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో

వెనకబడిన తరగతుల వృత్తిదారులకు అండగా ఉంటున్న ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపిద్దాం మన్నూరు భాస్కరయ్య ఎపి చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలో నవాబ్ పేట. కిసాన్ నగర్. నజీర్ తోట తదితర ప్రాంతాల్లో రజక వత్తిదారుల కుటుంబాలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో రాష్ట్ర నాయకులు గుంజి దయాకర్, జిల్లా నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవాబుపేట చెంచయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, కోటయ్య ఇండ్ల దగ్గర రజక వృత్తిదారులతో కలిసి మాట్లాడారు.

ఎంఆర్‌పిఎస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని క్రిష్ణపాడు, చామాదాల ఎస్‌సి కాలనీలలో ఎంఆర్‌పిఎస్ నాయకులు దేవరపల్లి మాధవ మాదిగ ఆధ్వర్యంలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపునకు ఎంఆర్‌పిఎస్ నేతలు ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొని వారు మాట్లాడారు. టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం ఎంఆర్‌పిఎస్ నేతలు ప్రతీ మాదిగ పల్లెలో ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలిపించుకునే భాద్యత మనదని ఎస్‌సి వర్గీకరణ సాధించే దిశగా ఎంఆర్‌పిఎస్ ప్రతిమాదిగ పల్లెల్లో గడపగడపకు ప్రచారం చేస్తూ నియోజకవర్గంలోని మాదిగలు ఏక తాటిపైకి రావాలని మాదిగల మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును ఒక్కసారి అందుకుని ఓటుని వినియోగించుకుని ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటాలని పిలుపునిచ్చారు. టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే మాదిగల గెలుపుగా భావించి ఇప్పటి వరకు ఎస్‌సి వర్గీకరణపై స్పందించని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన ధ్వజమెత్తారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటే మాదిగల భవిష్యత్ మారుతుందని ఇప్పటికైనా మాదిగలు ఒక్కసారి మన మంచి కోరేవారికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి వింజమూరు మండల ఇన్‌ఛార్జి గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాజర్ల తిరుపాలు మాదిగ, గంగపట్ల నాగరాజు, గంగపట్ల రవీంద్ర మాదిగ, కూసుపాటి బాబు మాదిగ, గంగపట్ల సురేష్ మాదిగ, జి మురళి మాదిగ, దేవరపల్లి అల్లూరయ్య, శెట్టిపల్లి ప్రసాద్ మాదిగ, దుద్దుకూరి నాగరాజు మాదిగ, మాదిగ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

బెదిరిస్తే ఊరుకోం.. : కాకర్ల

ప్రజాశక్తి-కలిగిరి

ప్రచారంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న కాకర్ల సురేష్

ఎవరో బెదిరిస్తే తాము బెదరమని, తమ బ్లడ్‌లోనే భయం అనేది లేదని ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మండలంలోని పెద్దఅన్నలూరు, కమ్మవారిపాలెం, కాకుటూరు, వెలగపాడు, పాతూరు, కొత్తూరు, తిమ్మారెడ్డి పాలెం, అయ్యపురెడ్డి పాలెం ఎస్‌సి ఎస్‌టి బిసి కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లెవాసులు కాకర్ల సురేష్‌కు అపూర్వ స్వాగతం పలికారు. ప్రజలు భారీగా తరలివచ్చి హారతులు ఇస్తూ గ్రామంలోకి ఆహ్వానించారు. అధికారపక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా టిడిపిని గెలిపించి తీరుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చేయాల్సిన పాలకులు దానిని మరిచిపోయి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తమ వెంట నడుస్తున్న కార్యకర్తలను బెదిరిస్తే సహించమని, కార్యకర్తలకు, ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ప్రజల్లో అపూర్వ స్పందన లభిస్తుందని, ఎక్కడికి వెళ్లినా సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపిని గెలిపిస్తామని చెబుతున్నారని వెల్లడించారు. ఎన్నికల్లో కచ్చితంగా తాము గెలుపొంది ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేసుకుంటామని వెల్లడించారు. ఎలాంటి బెదిరింపులకు భయపడమని, తమ బ్లడ్‌లో భయం అనేది తెలియదన్నారు. అడ్డంకులు సృష్టించాలని, చూస్తే, ఊరుకోబోమన్నారు. ఉదయగిరి కోటపై జూన్ 4న తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా ఉదయగిరిని సిరులగిరిగా చేసేందుకు జనరంజకమైన మేనిఫెస్టోను విడుదల చేశానని, అందులో పొందుపరిచిన ప్రతి అంశాన్ని నెరవేరుస్తానని తెలిపారు. ప్రతి 50 గడపలు ఉన్న గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యత తాగునీటికి ఇస్తానని తెలిపారు. ప్రజా సేవకులం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చామని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఉమ్మడి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్ అనే తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని అభ్యర్థించారు. కలిగిరి టిడిపి మండల నాయకత్వంలో జరిగిన పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, బి.నరసింహులు, చుండి క్రిష్ణారెడ్డి, కాకు మహేష్, మాదాల శ్రీనివాసులు, పూసల వెంగప నాయుడు, వరప్రసాద్, సిహెచ్ తాతయ్య, చేరెడ్డి సుబ్బారెడ్డి, బుజ్జయ్య, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

ప్రచారంలో మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి రూరల్

ఐదేళ్ల జగన్ పాలనతో జనం విసిగిపోయారని, తనకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలం పరిధిలోని గౌరవరం, అన్నగారిపాలెం పంచాయతీల్లో ఆయన టిడిపి బిజెపి జనసేన నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలికారు. మండుటెండను సైతం లెక్క చేయక భారీగా విచ్చేసిన జనంతో గ్రామాల్లోని రోడ్లు కిక్కిరిశాయి. స్థానిక సమస్యలు ప్రస్తావించిన ఆయన అన్నింటినీ పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడు పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చాడన్నారు. రాష్ట్రంలో లాండ్ టైట్లింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్లుగా వైసిపి ప్రభుత్వ జిఒ తెలియజేస్తుందన్నారు. ఎపి ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి ఛైర్‌పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారని, ఈ భూరక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడుతున్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ.8లక్షల కోట్లు స్వాహా చేశారన్నారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణను తొలగించడానికే రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారన్నారు. జగన్‌రెడ్డి బినామీ కంపెనీ ఇండో సోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూముల్ని కారు చౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా జగన్ భూ మాఫియా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికే తొందర తొందరగా ఈ చట్టం చేశారన్నారు. జగన్‌మోహన్ రెడ్డికి ఓటు వేయడమంటే మన భూ హక్కుల్ని, మన ఆస్తి హక్కులపై అధికారాల్ని పూర్తిగా వైసిపి నాయకులకు కట్టబెట్టినట్లే అవుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్ల అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని ఎద్దేవా చేశారు. వైసిపికి ఓటేస్తే విధ్వంసమేనని తెలిపారు. ప్రతిఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసిపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టిడిపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. 2014, 2019లో వరుసగా రెండుసార్లు గెలిచిన ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డి ఒక్క పని చేసింది లేదన్నారు. దోచుకోవడం, దాచుకోవడం పైనే ఆయనకు శ్రద్ధ తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్ తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్లలో ఎంఎల్ఎ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికే కావలిని అరాచకాలకు, గంజాయికి కేంద్రంగా మార్చాడని విమర్శించాడు. ఎంఎల్ఎ మాయమాటలు విని మరోసారి ఆయనను గెలిపిస్తే కావలి భవిష్యత్ అంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ప్రజలపై ఉందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం ఉంటుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డిఎస్‌సి పెట్టడం జరుగుతుందన్నారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ఉప్పల వెంకట్రావు, నాయుడు రాంప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు సిద్ధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

చంద్రబాబువి హత్యా రాజకీయాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో హత్య రాజకీయాలు చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని కొండకింద పల్లెలో మూలే పద్మజ వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాదయాత్ర చేసి ప్రజల కష్టనష్టాలు తెలుసుకొని నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులకు అందించారన్నారు. ఎన్నికల సందర్భంగా సంక్షేమ పథకాలను ఈసీ ద్వారా అడ్డుకొని పెన్షన్లు పొందే 34మంది అవ్వాతాతల పొట్టన పెట్టుకున్న రాక్షసుడు చంద్రబాబు అన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటువేసి వైసిపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో మహిళలు గ్రామస్తులు మేకపాటిని ఘనంగా సన్మానించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదుపుతప్పి బోల్తాపడిన కారు

అదుపు తప్పి వాహనాలు బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మలుపు వద్ద కారు కాలువలోకి దూసుకెళ్లగా, ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆటోలో ఉన్న ఉన్న ఖాదర్‌పూర్ గ్రామానికి చెందిన బారెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వ్యక్తిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కారులో ఉన్న వ్యక్తికీ స్వల్ప గాయాలయ్యాయి.

'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి వరికుంటపాడు

మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో శుక్రవారం రెండోవిడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు కరిష్మా, ఠాగూర్, కోటేశ్వరరావు పాల్గొని 252మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అనంతరం ఎంపిడిఒ తోట వెంకట కృష్ణకుమారి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవిలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఏపిలిగుంట గ్రామంలో శుక్రవారం వైసిపి సీనియర్ నాయకులు రసం రామకృష్ణారెడ్డి, సర్పంచ్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి ఎంపిటిసి హజరత్ రెడ్డిలు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు గ్రామంలోని ప్రతీఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూనే మరోపక్క వారికి అందుతున్న మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. మే 13 వతేదీ జరిగే ఎన్నికల్లో నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు ఈవిఎం నమూనాను చూపిస్తూ 4వ నెంబర్‌పై రెండు ఓట్లు వెయ్యాలని కోరారు. కార్యక్రమంలో బూమన శ్రీనివాసులురెడ్డి, సచివాలయ కన్వీనర్ నారాయణ రెడ్డి, నన్నపురెడ్డి హాజరత్ రెడ్డి, నన్నపురెడ్డి అమర్ రెడ్డి, రాజుల మనోజ్ కుమార్ రెడ్డి, భూమన ప్రసాద్ రెడ్డి, రాజుల ఓబుల్ రెడ్డి,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల) : **సార్వత్రిక** ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ పేదల ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని కోరుతూ ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన చేజర్లలో తూర్పు వీధి గిరిజన కాలనీ దక్షిణపు వీధి బస్టాండ్ సెంటర్‌లో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. వైసిపి యువ నాయకులు తూమాటి వంశీకృష్ణా రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, వైసిపి నాయ కులు గడ్డం మాలకొండారెడ్డి, వంగవరపు దామోదర్ రెడ్డి, ఉడుత పుల్లయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యులు షేక్ బషీర్ అహ్మద్, సచివాలయం కన్వీనర్ పటాన్ రసూల్ ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయితీలో శుక్రవారం వైసిపి సీనియర్ నాయకులు మన్నన్ భాషా, నాయక్ రసూల్, నవాజ్ స్థానిక నేతలు విస్తృత ప్రచారాన్ని నిర్వహించి ఎలక్ట్రానిక్ ఓటు వేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కలిగించారు. ఎంఎల్ఎగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డికి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నామని తెలిపారు.

కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన నాయకులు

టిడిపిలోకి 20 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని ఆర్లపడియ పంచాయతీ నుండి 20 కుటుంబాలు వైసిపిని వీడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం వింజమూరులోని టిడిపి ప్రధాన పార్టీ కార్యాలయంలో మండల నాయకత్వం మండల కన్వీనర్ బయన్న ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ఉప్పు కోనయ్య సారథ్యంలో ఆర్లపడియ పంచాయతీ కొట్టాయిపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు తప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మేకపాటి కుటుంబం వల్ల ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదని, వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ప్రజా సేవకులైన ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అనే తన గెలుపునకు కృషి చేయాలన్నారు. ప్రజా సేవకులైన ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు మద్దతు తెలపాలని టిడిపి విజయానికి కృషి చేయాలని వైసిపిని వీడిమని ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. వైసిపిని విడి టిడిపిలో చేరిన వారు ఆర్ కాశయ్య, వై చెన్నయ్య, ఆరిమల్లి నరసయ్య, ఆరిమల్లి నరసింహులు, దుడ్డుకూరు రవి, పొత్తులూరు రమణయ్య, ఎస్.అంకయ్య, ఎస్ పాపయ్య, మాజీ సర్పంచ్ మాల్యాద్రి, శాస ముని, మూలె ఎర్రయ్య, ఎస్ వంశీకృష్ణ ఉన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బాలకృష్ణ, కొండలరావు, గ్రామ నాయకులు ఉప సర్పంచ్ మాల్యాద్రి, సీనియర్ నాయకులు కె.నరసింహులు నాయకులున్నారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-సంగం : మండలం లోని దువ్వూరు, గాంధీజన సంఘం, పెరమన గ్రామాలలో మాజీ మంత్రి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. జై టిడిపి జై ఆనం అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంఎల్ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి శ్రీధర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి, మారెల్ల శ్రీనివాసులు, హజరత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కోటయ్య, దయాకర్ గౌడ్, మాణికల కృష్ణమూర్తి, నెల్లూరు శేషయ్య, కృష్ణ, పిట్టు రేణుకారెడ్డి, పట్టాభిరామిరెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని అనేమడుగు పంచాయతీ కట్టకిందపాలెం గ్రామంలో ఆనేమడుగు టిడిపి ఇన్‌ఛార్జి ఉప్పాల ఎల్లరావు ఆధ్వర్యంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పాల ఎల్లరావు మాట్లాడుతూ ఆనేమడుగు పంచాయతీలో కట్టకింద పాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని అలాగే ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుపతిరావు, జ్వాలారావు, గుడిపల్లి వెంకయ్య, మంద చిన్నయ్య, కోనంగి ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని మాసాయిపేటలో టిడిపి నాయకులు శుక్రవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డమ్మి ఈవిఎంలతో సైకిల్ గుర్తుపై ఓటు ఎలా వేయాలో ప్రజలకు వివరించారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గానుగపెంట ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చిన్న బొగ్గవరపు శ్రీహరి, మాధవ, నారాయణ, రసూల్, గంగాధర్, శేషయ్య, బాలకృష్ణ, శీను, పెద్ద వెంకయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

ప్రజాశక్తి-విడవలూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పాలనతో రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మిక్కిలి సంతోషంగా ఉన్నారని, రెండు రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ప్రజలే జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటారని వైఎస్సార్సీపీ యువనేత, పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పార్లపల్లి గ్రామంలో స్థానిక వైఎస్సార్సీపీ నేత తిక్కవరపు జనార్ధన్ రెడ్డి, ఎంపీటీసీ దాసరి శైలజ,పంచాయతీ వైస్ సర్పంచ్ మాదవయ్యతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి

ప్రచారం చేస్తున్న నేహారెడ్డి

తెలుసుకున్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో మరింత సంక్షేమం, అభివృద్ధి అందిస్తారని,రాష్ట్ర భవిష్యత్ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎవరు ఎన్ని విధాలుగా ప్రలోభపెట్టిన ప్రజలంతా జగన్ వైపే ఉంటారని అన్నారు. ప్రచారానికి వెళ్లిన మాకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. అడగకుండానే జగన్ నే మేమే ఓటేస్తామని బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. విజయసాయి రెడ్డి సతీమణి సునంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, మంచి చేసే ప్రభుత్వానికే గెలిపించుకోవాలని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ద్వారా పథకాలు కొనసాగుతాయని అన్నారు. నెల్లూరు విజయసాయి రెడ్డి సొంత జిల్లా. ఈ జిల్లా వాసిగా ఈ ప్రాంత అభివద్ధికి శక్తి వంచన లేకుండా కషి చేస్తారని, ఈ మేరకు చరిత్రలో మొదటి సారిగా పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేశారని అన్నారు. ప్రజలకు తమ కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రచారంలో స్థానిక వైఎస్సార్సీపీ నేతల దాసరి మల్లికార్జున, పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, పార్టీ మహిళా నేత కర్తం జ్యోతి, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి వర్మ, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి, పిల్లా సుజాత, గ్రామస్తులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లోనే కాదు.. అటు అభివృద్ధిలో, ఇటు సంక్షేమంలో కూడా మంత్రి కాకాణి గోవర్ధన్ రె డ్డిది ఎప్పుడూ నంబర్ స్థానమని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు వ్యాఖ్యానించారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకొని శుక్రవారం ఆయన సర్వేపల్లి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా సురేంద్ర బాబు మాట్లాడుతూ 2019లో ఎమ్మె ల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి గోవర్ధన్ రెడ్డి తన జీవితాన్ని సర్వేపల్లి నియోజకవర్గం ప్ర జల సం క్షేమం కోసం, అభివద్ధి కోసం అంకితం చేశార న్నారు. 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కాకాణికి ఓటేసి గెలిపించాలని కోరారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కోవూరు: తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయాన్ని కోరుతూ శుక్రవారం వారం గౌడ సంఘం నాయకులు కొడవలూరు మండల పరిధిలోని రేగడిచెలిక, చంద్రశేఖర పురం, కమ్మపాళెం గ్రామాల్లోని గమళ్ల కులస్తులందరికీ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు . అ గౌడ సామాజిక వర్గానికి చెందిన కుటుంబా లతో నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డి గెలుపు ఖాయమని చెప్పారు. అన్ని ప్రాంతాల్లోనూ అత్యధిక మెజారిటీ వచ్చే సూచనలే కనిపిస్తున్నాయని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకంటే అన్ని వర్గాల ప్రజల అభివద్ధి వీలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దాసరి శ్రీనివాసులు,బండ్ల సుధీర్, యేనేటి నిరంజన్, వెంకయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-మనుబోలు: రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. ఈసంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. మనుబోలు ఎంపీడీఓ ఆఫీస్ ఎదురుగా నెల్లూరు నుంచి చెన్నై రోడ్ లో తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం, చిల్లకూరు గ్రామానికి చెందిన బండి వేణు, ఆకాష్‌లు బైక్‌పై వెళుతున్నారు. బైక్ డివైడర్‌ను ఢీకొంది. దీంతో వేణు తలకు బలమైన గాయ మవడంతో ఆయన అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడు నాయుడుపేటలో మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతు న్నాడు. ఆకాష్ నాయుడుపేట లో ఇంటర్మీడ ియట్ చదువుతున్నాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అవినీతికి పరాకాష్ట 'ప్రసన్న'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

అవినీతికి పరాకాష్ట నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అని కోవూరు నియోజకర్గ ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మైపాడు గ్రామంలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయుకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో మైపాడు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దూవ్వురు కళ్యాణ్ రెడ్డి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి అనీ , ఎప్పటికప్పుడు ఇందుకూరుపేట మండల అభివృద్ధికి తన వంతు కృషితో పాటుపడుతు ఉంటారన్నారు.మైపాడు అభివృద్ధి కళ్యాణ్ రెడ్డి పాత్ర కీలకం అనీ అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి అవినీతికి ఇమడలేక కళ్యాణ్ రెడ్డి టీడీపీ లోకి రావడం ప్రసన్న కుమార్ రెడ్డి జీర్ణించుకోలేక ఆయనపై దుష్ప్రచారాలు చేయడం తగదన్నారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూప్రసన్న కుమార్ రెడ్డి, విజయసాయి రెడ్డి ఇద్దరు అవినీతికి పరాకాష్ట అని అన్నారు. ప్రజలంతా కలిసి ప్రసన్న కుమార్ రెడ్డి కి త్వరలోనే బుద్ధిచెబుతారన్నారు. కళ్యాణ రెడ్డి కుటుంబ ఉన్నత విలువలు కలిగిన కుటుంబం అని అలాంటి వ్యక్తి పై ప్రసన్న కుమార్ రెడ్డి దుష్ప్రచారాలు చేయడం

మాట్లాడుతున్న వేమిరెడ్డి దంపతులు

అతని పతనానికి నాంది అనీ అన్నారు. రాష్ట్రంతో పాటు కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టీడీపీ ప్రభుత్వం రావాలన్నారు. ఎన్నికల తర్వాత ప్రసన్న కుమార్ రెడ్డి నియోజక వర్గంలో కనపడం ˇన్నారు. ఓటమి భయం ప్రసన్నకు పట్టుకుం దన్నారు. తమనేమన్నా ఒప్పు కుంటాము కానీ కళ్యాణ్ రెడ్డినీ అంటే ఉరుకునే దిలేదన్నారు. కార్యక్రమంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వేమిరెడ్డి అర్జున్ రెడ్డి, నీలిమ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పిఎల్‌రావు, గంపల అనిల్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కి ఇవే చివరి ఎన్నికలు:

ప్రజాశక్తి-కావలి.

వైసీపీ అధినేత వై. ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇవే చివరి ఎన్నికలు అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్ అభిప్రాయపడ్డారు.కావలి పట్టణం జర్నలిస్ట్ క్లబ్ లో శుక్రవారం జరిగిన పాత్రికేయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలన లో రాష్ట్రం అప్పుల ఊబి లో కూరుకు పోయిందన్నారు. ప్రతి ఇంటి పైన పది లక్షలు అప్పు ఉందన్నారు. ఇవ్వన్నీ ఎలా తీరుతాయని నిలదీశారు. బటన్ నొక్కడం ముఖ్య మంత్రి విధి కాదని రాష్ట్రానికి సంపద పెంచి ప్రజల్ని ఆదుకోవాలన్నారు. పెన్షన్స్ ఇవ్వడానికే ప్రతి నెలా ప్రజల ఆస్తులు అయిన ప్రభుత్వ కార్యాలయాలు తనఖా పెట్టిన జగన్ మళ్లీ తాను ముఖ్య మంత్రి అయితే తనఖా పెట్టడానికే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పెట్టాడని అన్నారు.

సాయిబాబాకు పల్లకి సేవ

ప్రజాశక్తి-మనుబోలు: మనుబోలులోని గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం రాత్రి స్వామివారికి ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి పల్లకిని తమ భుజాలపై ఉంచుకొని సాయి నామస్మరణ చేస్తూ గ్రామంలోని పురవీధులలో ఊరేగించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

గట్టి చర్యలు చేపట్టాలి..

మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అన్ని ప్రక్రియలు సజావుగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టి పోలీసు విభాగం పర్యవేక్షించాలని నెల్లూరు సిటీ -117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, సూచించారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ విభాగంలో నియోజకవర్గ పోలీసు అధికారులతో సమీక్షా సమావే శాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ మరికొన్ని గంటల్లో ప్రారంభమవుతున్న సందర్భంగా తీసుకోవాల్సిన వివిధ చర్యలను చర్చించారు. ప్రచార సమయం ముగిసిన తర్వాత చెపట్టాల్సిన విధులు, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత, ఈవిఎంల తరలింపులో జాగ్రత్తలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా, శాంతి భద్రతల విఘాతంపై ఇంటెలిజెన్స్ సమాచారంతో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నగర డిఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, అన్ని పోలీస్ స్టేషన్ల సి.ఐ లు, ఎస్.ఐ. లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణం కచ్చేరిమిట్ట నివాసులు సంయుక్త సేవా సంస్థ సభ్యులైనటువంటి అళహరి రామక్రిష్ణ వారి అమ్మ కీ శే అళహరి. రంగనాయకమ్మలి పేరుపై శుక్రవారం కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలోఉన్నపిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకుంటున్న విద్యార్థులకు 50 ఎగ్ బిర్యానీ ప్యాకెట్లను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా వితరణ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న కావ్య కృష్ణారెడ్డి

వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలోని నలుగురు గృహ సారధులు, ఒక వాలంటీర్, మరో 10 వైసీపీ కుటుంబాల వారు శుక్రవారం టీడీపీ లో చేరారు. కావలి పట్టణం 19వ వార్డుకు చెందిన వాలంటీర్ సుసన్న, గృహసారధులు రాజ, వైష్ణవి, యషియా, దివ్య తేజ, వైసీపీ కుటుంబ సభ్యులు టిడిపిలో చేరారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం 19వ వార్డు నాయకులు ఏగూరి చంద్రశేఖర్, జలదంకి విజయ్ కుమార్, లూధియమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

ఎస్‌పి కె . ఆరిఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 13న జిల్లా వ్యాప్తంగా జరగనున్న ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించి, ఎన్నికలకు సంబంధించి విధివిధానాలుపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పరిస్థితులు.. పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు వివరించారు. పోలింగ్ స్టేషన్ పరిసరాలలో 144 సెక్షన్ , 30 పోలీస్ యాక్టులు అమల్లో ఉంటాయన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వహిస్తూ, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా చివరి క్షణం వరుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడింగ్ ఉండేలా క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని, మహిళలు, వద్ధులు పట్ల మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించామన్నారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రంలోనికి ఎవ్వరికీ అనుమతి ఉండదన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మంచినీళ్ల బాటిల్స్, ఇంకు సీసాలు, బాల్ పెన్నులు, మొబైల్ ఫోన్లు మొదలైన వాటిని అనుమతి లేదన్నారు. పోలింగ్ కేంద్రాలకు 200 గజాలలోపు జన సమూహం లేకుండా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలియ జేయాలన్నారు. పోలింగ్ సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఇతర అడ్డంకులు కల్పించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సిసి కెమేరాలు, బాడీవార్న్ కెమేరాలు వినియోగించి అవాంఛనీయ ఘటనలు, నేరాలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన నియమనిబంధనలను అందరూ తప్పక పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు, ప్రజలు పోలీసు వారికీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అక్రమ మద్యం, నగదు రవాణా జరగకుండా విస్తతంగా తనిఖీలు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి ఆరిఫ్

ఎన్నికల విధులకు ప్రత్యేక అధికారులు

జిల్లాలో ఎన్నికల నిమిత్తం ప్రత్యేక అధికారులుగా నగర నియోజకవర్గానికి నగర డిఎస్‌పి, రూరల్ నియోజ కవర్గానికి ట్రాఫిక్ డిఎస్‌పి, కోవూరు నియోజకవర్గానికి దిశ డిఎస్‌పి, సర్వేపల్లి నియోజకవర్గానికి రూరల్ డిఎస్‌పి, కావలి నియోజకవర్గానికి కావలి డిఎస్‌పి, ఆత్మకూరు నియోజ కవర్గానికి ఆత్మకూరు డిఎస్‌పి, కందుకూరు నియోజకవర్గానికి కందుకూరు డిఎస్‌పి, వెంకటగిరి నియోజకవర్గానికి ఏఆర్ డిఎస్‌పిలకు ఎన్నికల విధులు కేటాయించామన్నారు. ఎక్కడైనా ఎటువంటి చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలు జరుగుతున్న యెడల డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చు.. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్‌పి సిహెచ్ సౌజన్య, అడిషనల్ యస్.పి.(ఏఆర్) శ్రీనివాసరావు, సబ్ డివిజన్ అధికారులు, ట్రైనీ ఐపిఎస్,సిఐలు, ఎస్‌బి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటర్లను చైతన్యపరచడమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లను చ్కెతన్యపరచి ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సంతపేట సెయింట్ జోసఫ్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పింక్ పోలింగ్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఓటర్లలో చ్కెతన్యం కల్పించి ఓటింగ్‌శాతం పెంచడమే లక్ష్యంగా భారత ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు వినూత్నంగా చేపట్టిందన్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాన్ని అందంగా ముస్తాబు చేసి మహిళలకు ఆహ్వానం పలికేలా పింక్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సంతపేటలోని 30వ నెంబరు పోలింగ్ కేంద్రంలో మొత్తం 1353 ఓటర్లుండగా ఇందులో 756మంది మహిళా ఓటర్లు, 597 మంది పురుషులు ఓటర్లుగా ఉన్నారు. కలెక్టరు వెంట మున్సిపల్ సిటీ ప్లానర్ దేవీకుమారి, హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ, బిఎల్‌వో మౌనిక ఉన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

టిడిపి కూటమి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య మాదిగ కోరారు. నగరంలోని అంబేద్కర్ భవన్లో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా రూపొందించిన కరపత్రాలను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో మాదిగల అభివద్ధికి అనేక పథకాలు ఉండేవన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కిందన్నారు. గత ఐదేళ్లుగా మాదిగల అభివద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. టిడిపి మాదిగలకు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిందని వారందరిని గెలిపించాలని కోరారు. జిల్లాలో మాదిగలందరూ టిడిపికి ఓట్లు వేసి ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలిగిరి చిన్నయ్య తో పాటు పలువురు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు

ఓటరు కార్డుకు ప్రత్యామ్నాయంగా
గుర్తింపు కార్డులు ఇవీ..

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మే 13న పోలింగ్ రోజున ఓటరు గుర్తింపుకార్డుతో పాటు 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగిం చుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో పాటు ఆధార్‌కార్డు, ఎంజి ఎన్‌ఆర్‌ఈజిఎస్ జాబ్‌కార్డు, బ్యాంకు / పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్, , కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీ చేయబడిన ఆరోగ్యబీమా స్మార్ట్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఎన్‌పిఆర్ (నేషనల్ పాపులేషన్ రిజిష్టర్) కింద ఆర్‌జిఐ (రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా) జారీ చేసిన స్మార్ట్‌కార్డు, తదితరాలతో ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు.

రూ.9.25లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఏర్పాటు చేసిన పలు చెక్‌పోస్టుల వద్ద పోలీసు తనిఖీల్లో ఎటువంటి రశీదులు, పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 9,25,500 లక్షల నగదును స్వాధీనం చేకు న్నారని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ శుక్రవారం వెల్లడిం చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నేడు తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలి స్తున్న చిన్నబజార్ పరిధిలో రూ. 1,53,000/-, కొడవలూరు పరిధిలో రూ.5,00000/-, వికె పాడు పరిధిలో రూ.2,72,500/- నగదు స్వాధీనం చేసు కున్నామ న్నారు. మను బోలు పరిధిలో-12, దుత్తలూరు-10, ఏఎస్ పేట-6 బాటిల్స్ , ఎఫ్‌జె వాష్ -1100 లీటర్లు , ఎస్‌ఈబి డిపిఎల్-198 మద్యం బాటిల్స్ లను సీజ్ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50వేలకు మిం చినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబ ంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులకు అపూర్వ స్వాగతం

ప్రజాశక్తి కోవూరు

జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశానికీ చేసిన మేలు ఏ ప్రభుత్వం చేయలేదని కోవూరు లో కాంగ్రెస్ గెలుపు నియోజకవర్గంకు సోపానం అని కాంగ్రెస్ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నారపరెడ్డి కిరణకుమార్ రెడ్డి అన్నారు. కొడవలూరు, బుచ్చి మండలాల్లో మిక్కిలిం పేట, దామరమడుగు తదితర దళిత కాలనీ లో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. కాంగ్రెస్ అభిమానుల సిపిఎం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన కు అపూర్వ స్వాగతం పలికారు. మిక్కిలింపేటలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తనగెలుపునకు అదేవిధంగా ఎంపి అభ్యర్థి కొప్పుల రాజుల గెలుపునకు కృషిచేయాలని నాయకులకు సూచించారు. అదేవిధంగా దామరమడుగు జక్కా వెంకయ్య స్వగ్రామంలో ఎన్నికల రోడ్డు షో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత మేలు అన్ని వర్గాలు వారికి జరగాలంటే కాంగ్రెస్ కు ఓటేయాలన్నారు. ఇక్కడ ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. కాంగ్రెస్ లో అందరికి సమానత్వం ఉంటుందని, టీడీపీ, వైసీపీది ధనవంతులు పార్టీలు అని అన్నారు. పేదల పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీయే నని అన్నారు ఎల్లుండి జరిగేఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించలని కోరారు కార్యక్రమం లో సిపిఎం నేతలు గోనె దయాకర్, మల్లికార్జున, కాంగ్రెస్ మండలం కన్వీనర్ హాజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోవూరు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ కిరణ్‌కుమార్‌రెడ్డి